నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 19, ఫిబ్రవరి 2024 పేజీలు: 04




# తాగుబోతుల అడ్డాగా.. ప్రభుత్వ బాలికల హాస్టల్




ఈ దుస్థితి ఏంటని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన..

అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్..

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్‌పల్లి బాబూజీ నగర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టల్, బాలికల పాఠశాల ప్రహరీ గోడల పక్కన మందు బాబులకు అడ్డగా మారిందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాలు మరీనా పాలనలో సమస్యలు పెరుగుతున్నాయి తప్ప, తగ్గడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ చూసినా వసతుల కరువు, ఆటస్థలాల కొరత, సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల ఒక భాగం అయితే, ఇక్కడ రాత్రి అయ్యిందంటే మందు బాబులకు అడ్డాగా మారుతున్నాయని, వ్యవస్థలో ప్రభుత్వ విద్యకు ఎంతటి దుస్థితి చేకూరిందని చెప్పడానికి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ పాటశాల తోపాటు ప్రక్కనే వున్నా గిరిజన వసతి గృహాలే నిదర్శనమని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు సరైన మూత్రశాలలు, తాగడానికి నీరు, వాడుకోవడానికి బోరునీరు లేవంటే ఎంతటి దయనీయ పరిస్థితి నెలకొందో ఊహించుకోవచ్చు. మిగతా 2లో..



## పాత్రికేయులపై దుర్భాషలాడిన మాజీ ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్

# బహిరంగ క్షమాపణ చెప్పాలి

మిగతా 02లో..

# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే

- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు మాత్రమే "ఖాకీలు" కాదు..
- డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు: మనసాని కృష్ణారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ హైదరాబాద్:**

ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి మిగతా 2లో..

# అక్రిడిటేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే..

(మొదటిపేజీ తరువాయి..)

పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజారవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరికొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్‌లు ప్రవేశపెట్టిందని డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మనసాని కృష్ణారెడ్డి అన్నారు. రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించే వారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడిటేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారనే ఆరోపణలున్నాయి. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడిటేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడిరది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల వాడకూడని భాషను వాడుతూ తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే పాత్రికేయులుపై చర్యలు తీసుకుంటామని కొందరు అధికారులు, ఖాకీలు చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండిరచాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనే ప్రశ్న వేయాల్సి వస్తే ప్రజాపక్షాన నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టి ఉన్నది ఉన్నట్లుగా సమాజానికి చూపేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషన్‌కి దరఖాస్తు చేయని ఎందరో గొప్ప పాత్రికేయులు నేటికీ ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు చెప్పడం నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న అధికారులు, పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడిటేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి.

## తాగుబోతుల అడ్డాగా ప్రభుత్వ బాలికల హాస్టల్

(మొదటిపేజీ తరువాయి..)

ఈ పాటశాల బాపూజీనగర్ బస్తిలో మెయిన్ రోడ్డుకి ఆనుకొని ఉందని, దీనికితోడు పాఠశాల పక్కన వెహికల్ పార్కింగ్ చేయడమే కాకుండా, వెహికల్ లో ఉండి మద్యం సేవించి మందు బాటిలను గేటు ముందు పడేసి, మూత్ర విసర్జన చేస్తూ, హాస్టల్లో ఉండే బాలికలకు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని, తమ పిల్లలకు చదువుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారు అధికారులు కోరారు.

రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు ధర్నా, నిరసన చేపడతామని హెచ్చరించారు.

## పాత్రికేయులపై దుర్భాషలాడిన మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- ఓయూ ఏసీపీకి వినతి పత్రం అందజేసిన ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్
- టీయూడబ్ల్యూజే 143-143 డిమాండ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడిన మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తన స్థాయిని మరిచి జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడడాన్ని ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే తీవ్రంగా తప్పుపట్టారు ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని సూచించారు పత్రికలు చానళ్లు స్థాపించిన వారికి కులము ఉండొచ్చునేమో కానీ కలాలకు కులం ఉండదని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకమైన పాత్ర పోషించారని ఆ విషయం మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు అధికారం పోయిందని అహంకారపు మాటలు మాట్లాడటం దారుణమన్నారు బందిపోట్ల రాష్ట్ర సమితి ఆగడాలను అవినీతి అక్రమాలను బయట పెడితే జర్నలిస్టులను హేళన చేయడం సరికాదని నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే 143 స్పష్టం చేశారు తక్షణమే మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:



చిలుకానగర్ లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ సి హెచ్ భద్రారెడ్డి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగరావు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డిసి ఆంజనేయులు

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:



ఉప్పల్ సర్కిల్లో డీసీగా బాధ్యతలు చేపట్టిన జి ఆంజనేయులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్ పురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మధిరలో పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 18:

మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న రాయపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ళ ఉద్ధండు కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాలు వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో దోర్నాల జాన్ బాబు, నాగలక్ష్మి దంపతుల నూతన గృహ ప్రవేశం మరియు వారి కుమార్తెల ఓణీలు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు తల్లి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అదే గ్రామంలో కంభంపాటి దాసు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు వెంట దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, తిరివిధుల వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, దోర్నాల రవి, కాశీరావు, నాగేంద్ర, బోల్లేపోగు సత్యానందం, కంచేపోగు లాజరు, నాగయ్య, వీరయ్య, మనిబాబు, సాయి కుమార్ తదితరులు ఉన్నారు.







# 2వ కారిడినల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

- యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ వారిని అభినందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అంతర్జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులకు కొదవలేదని, అలాంటి క్రీడాకారులకు నిత్యం వ్యాయామం స్పోర్ట్స్ పైన ఆసక్తి చూపెందుకు ప్లేగ్రౌండ్స్ అందుబాటులో ఉంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో విజయం సాధించి తెలంగాణకు పేరు ప్రతిష్టను పెంపొందించే వీలుంటుందని, మల్కాజిగిరి నియోజకవర్గం శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని లాల్ బజార్ ఫుట్బాల్ గ్రౌండ్ లో కారిడినల్ ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలనుఅయన ప్రారంభించారు. క్రీడాకారులకు మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందిస్తూ కరచాలనం చేశారు. అంతకుముందు పావురాలు, బెలూన్ ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ డాక్టర్ పూల ఆంటోనీ గౌరవార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరంలోని కంటోన్మెంట్, మల్కాజ్ గిరి, బొల్లారం పరిసర ప్రాంతాల్లో, ఒలంపిక్ క్రీడల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని దీంతోపాటు జంట నగరాల్లో అనేక అంతర్జాతీయ పోటీల్లో మెడల్ సాధించిన వారు ఉన్నారని తెలంగాణలోనీ హైదరాబాద్ లో స్పోర్ట్స్ కు విశిష్ట పేరు ప్రఖ్యాతలు వస్తున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు తన వంతు సహకారాన్ని ఎప్పుడు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ, బి.ఆర్ అంబేద్కర్ బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఖదిర్వన్, సీనియర్ నాయకులు వి. జీవకన్, హెూలీ ఫ్యామిలీ చర్చి ఫాస్టర్ మర్ రేడ్డి, నిర్వాహకులు రెమెండ్, మైకేల్, లూయాస్ అరుణ్ రాజ్ తనయుడు అశ్విన్ నాయుడు, బచ్చన్ పాల్గొన్నారు.




## నూతన ఎస్సై మధుబాబును మర్యాదపూర్వం కలిసిన మోటమర్రి గ్రామ ఎస్సీ కాలనీ యువకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -బోనకల్లు ఫిబ్రవరి 18:**

నూతనంగా బోనకల్ మండలానికి విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోనకల్ శ్రీయుత గౌరవనీయులు మధుబాబు ని మోటమర్రి గ్రామ ఎస్సీ కాలనీ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని బలవంతపు నరసింహ రావు, చిలుకూరి అప్పారావు, బలవంతపు దాసు కన్నె పోగు ప్రభాకర్ రావు పాల్గొనడం జరిగినది.



## దారా నాగరత్నం దశ దినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -మధిర ఫిబ్రవరి 18:**

మధ్యాహ్నం మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దార బాలరాజు తల్లి ధారా నాగరత్నం దశ దినకర్మలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దార నాగరత్నం కి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాథని కుమార్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్ టీవీ రెడ్డి, షేక్ జహంగీర్, పగిడిపల్లి దేవిడ్, జింకల కోటేశ్వరరావు, సిద్ధం శెట్టి సందీప్, మైలవరపు చక్రి, బాహాటం శ్రీనివాసరాజు, రామారావు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి మొదలవారు పాల్గొని నివాళులర్పించారు.

## నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం పక్కా..

- మోండా డివిజన్ బస్తీ చలో అభ్యాన్ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టేడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, మరొకసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం పక్క అని, సికింద్రా బాద్ కంటోన్మెంట్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150వ మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తో కలిసి, 199వ బూత్ లో బస్తీ చలో అభ్యాన్ కార్యక్రమని శ్రీ గణేష్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటింటికి కరపత్రలు అందజేసి, మోదీ ప్రభుత్వా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామాని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుందాని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి మోండా డివిజన్ కార్పొరేటర్ అత్తిలి వీర వర్ధన్ గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు పెద్ద శ్రావణ్, డివిజన్ ఉపాధ్యక్షులు హరికృష్ణ, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటమర్రి ఎస్సీ కాలనీ ఆధ్వర్యంలో సర్పంచ్‌కి ఘన సన్మానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 18:** మోటమర్రి గ్రామం నందు మోటమర్రి గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు ఆదివారం నాడు గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇందుని మరియు వారి పాలక మండల సభ్యులను గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానం చేయడం జరిగినది. సమావేశంలోని గ్రామ సర్పంచి శ్రీమతి కేతినేని ఇందుమాట్లాడుతూ అనేక కార్యక్రమాల్లోని ప్రజలు మరియు పాలకవర్గ సభ్యులు నాకు చేదుడు వాదోడుగా ఉండి వారి పూర్తి సహాయ,సహకారంతోని నా చేతనైనంతవరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేశానని తెలిపారు అదేవిధంగా బలవంతపు నరసింహారావు మరియు చిలుకూరి అప్పారావు గ్రామ సర్పంచ్ మరియు పాలకమండ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు గ్రామాభివృద్ధికి మంచి కృషి చేశారని ఆదర్శప్రాయంగా నిలిచారని కొని యాడారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ శేషగిరిరావు పాలక మండల సభ్యులు చేసిన కృషిని కొనియాడుతూ సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు శ్రీ పాటిబండ్ల విజయకుమార్, నంద్రు విశ్వనా థం,పేరబత్తిని రత్నాకర్,బలవంతపు నరసిం హారావు, కన్నెపోగు ప్రభాకర్ రావు,చిలుకూరి అప్పా రావు, కన్నెపోగు నాగరాజు, దాసు, అశోక్, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.



## బోనకల్ వ్యక్తి సినీ ఇండస్ట్రీలో గెలవడం గర్వకారణం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 18:** బోనకల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి హైదరాబాద్ సినిమా ఇండస్ట్రీలో వైస్ ప్రెసిడెంట్ గా గెలవడం గర్వకారణం అని బోనకల్ మండల తాసిల్దార్ పొన్నం చందర్ అన్నారు. స్థానిక రైతు వేదికలో తాసిల్దార్ పొన్నం చందర్ గిరిజన నాయకులతో కలిసి మూవీ టీవీ ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాస్ రాథోడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్టుగా ఎదగాలంటే ఎంతో కష్టపడాలని అలాంటిది ఆర్టిస్టు గా కొనసాగుతూ ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందటం నిజంగా బోనకల్ ప్రాంతానికి గర్వకారణమని ఆయన రాథోడ్ ను అభినందించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ... టాలెంట్ ఉన్నవారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని దానినీ సద్వినియోగం చేసుకోవడం వారిపై ఆధారపడి ఉంటుందని, ఏది ఏమైనా మా ప్రాంత గిరిజన బిడ్డ సినిమా ఇండస్ట్రీలో కొనసాగటం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గుగులోతు నాగేశ్వర రావు, గుగులోతు స్వామి, గుగులోతు పంతులు నా యక్, గుగులోతు శ్రీను, మొగులూరు రామకృష్ణ, పిచ్చేశ్వరరావు నాయక్, గుగులోతు నరేష్, భూక్యా సైదా గురక, బానోతు మురళి పాల్గొన్నారు.

